

తెలంగాణ భవన్‌లో సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 268వ జయంతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్. చిత్రంలో మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాయక్, మెతుకు ఆనంద్, చంద్రావతి, నాయకులు రూప్‌సింగ్, జాన్సన్ నాయక్, రామచంద్రు నాయక్, గాంధీ నాయక్, బీఆర్ఎస్ నేతలు, తదితరులు

పోడుభూములకు రైతుబంధు ఘనత కేసీఆర్‌దే

- తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఖ్యాతి బీఆర్ఎస్‌దే
- సేవాలాల్ స్ఫూర్తితో గిరిజనులు రాణించాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్
- తెలంగాణభవన్‌లో ఘనంగా సేవాలాల్ జయంతి
- గిరిజన సంప్రదాయ ప్రకారం భోగ్ భండార్ సమర్పణ

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): మహావీర్ సంత్ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. పోడు భూములకు రైతుబంధు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టంచేశారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కూడా కేసీఆర్‌దేనని ప్రశంసించారు. గిరిజనుల ఆరాధ్యదైవం మహావీర్ సంత్ సేవాలాల్ మహరాజ్ 268వ జయంతిని తెలంగాణభవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రులు సత్యవతిరాథోడ్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాయక్, మెతుకు ఆనంద్, నాయకులు రూప్‌సింగ్, జాన్సన్‌నాయక్, రామచంద్రునాయక్, గాంధీనాయక్, బీఆర్ఎస్ లంబాడా ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు పలువురు సేవాలాల్ మహారాజ్‌కు పుష్పాంజలి ఘటించారు. అనంతరం సేవాలాల్ మహారాజ్‌కు గిరిజన సంప్రదాయ ప్రకారం భోగ్ భండార్ సమర్పించారు. రాష్ట్ర ప్రజలను చల్లగా చూడాలని, కేసీఆర్‌ను అన్ని విధాలా ఆశీర్వదించాలని ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్‌ను లంబాడా కుల పెద్దలు ప్రార్థించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. కేసీఆర్ అంటే మరో సేవాలాల్ అని కీర్తించారు. గిరిజనులకు రిజర్వేషన్ పెంచిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. గవర్నర్ కోటాలో గిరిజనులకు ఎమ్మెల్సీ ఇచ్చే దమ్ము రేవంత్‌రెడ్డికి ఉన్నదా? అని ప్రశ్నించారు. 95 గిరిజన గురుకులాలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందించారని, రేవంత్‌రెడ్డి పాలనలో అవి అనాథలుగా మారాయని మండిపడ్డారు. మిషన్ భగీరథతో కేసీఆర్ గిరిజన తండాల్లో నీటి కష్టాలు లేకుండా చేశారని గుర్తుచేశారు.

మానవ శ్రేయస్సు కోసం కృషిచేయాలి: హరీశ్‌రావు

బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా గిరిజన బిడ్డలందరికీ మాజీ మంత్రి హరీశ్‌రావు శనివారం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ మహనీయుడు చూపిన ఆదర్శమార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించించి వారిని ఘనంగా గౌరవించుకున్నట్టు గుర్తుచేశారు.

రేవంత్ రైతుబంధు ఎగ్గొట్టారు: నిరంజన్‌రెడ్డి

పోడు భూములకు కేసీఆర్ పట్టాలిచ్చి రైతుబంధు కూడా అందజేశారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. గిరిజనులకు రైతుబంధు ఎగ్గొట్టింది రేవంత్ సర్కార్ అని మండిపడ్డారు. గిరిజనులను అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. కేసీఆర్ కిట్‌ల పంపిణీని కాంగ్రెస్ సర్కారు బంద్ పెట్టిందని విమర్శించారు. గిరిజనుల్లో నిర్మాణాత్మక మార్పు వచ్చిందని, అన్ని రంగాల్లో వారు రాణిస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి అహంకారంతో మాట్లాడుతున్నారని ఫైరయ్యారు. కేసీఆర్‌పై రేవంత్ చేస్తున్న అడ్డగోలు వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజన సంప్రదాయ దుస్తుల్లో తెలంగాణభవన్‌కు వచ్చారు.

మహబూబాబాద్‌లో పోలీసు బందోబస్తు మధ్య ర్యాలీగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

సేవాలాల్ ర్యాలీలో ఉద్రిక్తత

- మాజీ ఎమ్మెల్యేను అడ్డుకున్న పోలీసులు
- మహబూబాబాద్‌లో భారీ పోలీస్ బందోబస్తు
- ఎమ్మెల్యే పదవికి మురళీనాయక్ రాజీనామాచేసి గెలవాలి
- మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సవాల్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 15 : సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. అనంతారం వద్ద నిర్వహించిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ దంపతులు గిరిజనులతో కలిసి ర్యాలీగా బయలుదేరారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు ముందుగా ర్యాలీగా వెళ్తారని పోలీసులు చెప్పి శంకర్‌నాయక్ ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో శంకర్‌నాయక్ వర్గీయులు, పోలీసులకు మధ్య వాగ్వాదం నెలకొంది. ఎమ్మెల్యే ర్యాలీ వెళ్లిన అనంతరం శంకర్‌నాయక్ ర్యాలీని పంపించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ విలేకరులతో మాట్లాడుతూ గత సీఎం కేసీఆర్ పాలనలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని గుర్తుచేశారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు వీటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. మళ్లీ పోటీచేసి తనపై గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని శంకర్‌నాయక్ సవాల్ విసిరారు.

కేసీఆర్ జోలికొస్తే ఊరుకోం

రేవంత్‌కు బీఆర్ఎస్ నేత గోసుల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజలు మెచ్చే విధంగా మాట్లాడాలని బీఆర్ఎస్ నేత గోసుల శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. అంతేకానీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వాఖ్యలు చేయడం చాలా బాధాకరమని తెలిపారు. ప్రాణాలను పణంగాపెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన మహానాయకుడు కేసీఆర్‌ను దూషించడం సిగ్గుచేటని శనివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, ఇచ్చిన హామీలను గాలికివదిలేశారని విరుచుకుపడ్డారు. "తెలంగాణ జాతిపిత కేసీఆర్ జోలికొస్తే రేవంత్‌రెడ్డి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఖబర్దార్ రేవంత్.. భాష మార్చుకో, వ్యవహారం మార్చుకో.. లేకపోతే తెలంగాణ ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తారు" అని హెచ్చరించారు.

రేషన్‌కార్డులకు ఇంకెన్ని దరఖాస్తులు?

కాంగ్రెస్ సర్కారుపై కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాకేశ్ ఫైర్

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): రేషన్‌కార్డుల కోసం ప్రజలు ఇప్పటికే మూడుసార్లు దరఖాస్తు చేశారని, ఇంకెన్ని సార్లు చేయాలని బీఆర్ఎస్ నేత, కార్పొరేషన్ మాజీ చైర్మన్ చిరుమళ్ల రాకేశ్‌కుమార్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైంది తప్ప.. పేదలకు పథకాలు అందించే ఉద్దేశం లేదని మండిపడ్డారు. 14 నెలల పాలనలో పెంచుతామన్న ఫించన్లు పెంచలేదని, ఇస్తామన్న రేషన్‌కార్డులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం తెలంగాణభవన్‌లో పార్టీ నేతలు వెంకటేశ్వర్లు, కిశోర్‌గౌడ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అభయ హస్తం కింద రేషన్‌కార్డులతోపాటు ఐదు పథకాల అమలుకోసం 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు దరఖాస్తులు తీసుకున్నారని, గ్రామసభల్లో మరోసారి అర్జీలు పెట్టుకున్నారని, మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలు ఇంకోసారి దరఖాస్తు చేసుకున్నట్టు గుర్తుచేశారు. మూడుసార్లు దరఖాస్తు చేసినా ఒక్క రేషన్‌కార్డు ఇవ్వని రేవంత్‌రెడ్డి సర్కారు.. ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లో రూ.50 వసూలు చేస్తూ మళ్లీ దరఖాస్తులు తీసుకోవడం ఏంటని ఫైరయ్యారు. రేషన్‌కార్డులు ఇప్పిస్తామని కొందరు దళారులు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్టు ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఎలాంటి ఆర్భాటం లేకుండా 6.47 లక్షల రేషన్ కార్డులు జారీచేశారని, ఈ విషయాన్ని ఉత్తమ్‌కుమార్‌రెడ్డే అసెంబ్లీలో స్వయం గా చెప్పారని గుర్తుచేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూనే ఉంటామని హెచ్చరించారు.

రాష్ట్ర సాధకుడిపై విమర్శలా?

- మానసిక వ్యాధితో బాధపడుతున్న సీఎం రేవంత్
- కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్‌లో విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్, ఫిబ్రవరి 15: రాష్ట్రం సాధించి పెట్టిన కేసీఆర్‌ను తెలంగాణ నుంచి బహిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడడంపై మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తంచేశారు. శనివారం ఆయన నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి మానసిక వ్యాధి సోకిందని, ముఖ్యమంత్రిగా ప్రజలెవరూ ఆయనను గుర్తించడం లేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాల్సింది పోయి ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన రేవంత్ వ్యవహార శైలి ముఖ్యమంత్రి అయినామారలేదని ఎద్దేవాచేశారు. వందరోజుల్లో 420 హామీలు అమలు చేస్తానని ప్రజలను నమ్మించి సీఎం గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ముందు వాటిని నెరవేర్చాలని డిమాండ్‌చేశారు. కేసీఆర్‌ను బహిష్కరించడం కలలో మాటకాగా, తెలంగాణ ప్రజలు మాత్రం రేవంత్‌రెడ్డిని శాశ్వతంగా బహిష్కరించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు. మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసినా.. కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోయిందని చెప్పారు. రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా నోరు అదుపులో ఉంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో చేపట్టిన కుల గణన సర్వే బోగస్ అని ఆరోపించారు. కాంగ్రెస్‌పై నమ్మకంలేక ప్రజలు సర్వేలో పాల్గొనలేదని, పాల్గొన్న వారూ సరైన వివరాలు ఇవ్వలేదని తెలిపారు. తప్పుడు తడకల సర్వే అని బీసీ సంఘాలు ఆరోపిస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు సైతం బీసీ గణనను తప్పు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ ఆ సర్వే లెక్కను కాల్చిపడేయాలని తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో సర్వే ఎలా ఉందో అర్థం అవుతుందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌పై అడ్డమైన కూతలు ఆపేయాలని హెచ్చరించారు.

గౌడన్నల మెడపై ఎక్సైజ్ కత్తి!

- అక్రమ కేసులు బనాయిస్తున్న ఎక్సైజ్, నార్కోటిక్ బ్యూరో
- కల్తీ కల్లు విక్రయం తగ్గినా.. పెరిగిన కేసులు
- అక్రమంగా కల్లు విక్రయిస్తున్నారని వేధింపులు
- 2024లో భారీగా పెరిగిన అడాల్టేషన్ కేసులు
- ఈత వనాలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువు
- గీత కార్మికుల జోలికొస్తే ఊరుకునేది లేదు: శ్రీనివాస్‌గౌడ్

> మెదక్ టౌన్‌కు చెందిన రామచంద్రం గౌడ్ (పేరు మార్చాం) వయసు 80 ఏండ్లు. కల్తీ కల్లు విక్రయం కేసులో అతన్ని జైలుకు పంపారు. నాలుగు నెలల తర్వాత మరో కేసులో ఎక్సైజ్ పోలీసులకు నిషేధిత క్లోరో హైడ్రేడ్ (సీహెచ్) దొరికింది. జైల్లో ఉన్న రామచంద్రంగౌడ్‌పై ఈ కేసు అక్రమంగా బనాయించారు. ఈ కేసులపై అతన్ని జైల్లో వేయడంతో పాటు.. అతని ఆస్తులను అటాచ్ చేశారు. ఇలా అకారణంగా గౌడన్నలను కల్తీ కల్లు పేరుతో కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నది.

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): గౌడన్నల మెడపై సర్కారువారి ఎక్సైజ్‌శాఖ వేధింపుల కత్తి పెట్టింది. కల్తీ కల్లు పేరుతో గౌడన్నలను వేధింపులకు గురి చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నట్టు గౌడన్నలు వాపోతున్నారు. గతంలో గౌడన్నల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టగా.. వాటిని కొనసాగించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్సైజ్, యాంటీ నార్కోటిక్ బ్యూరోల ద్వారా కల్లు దుకాణాల యజమానులను తీవ్రంగా వేధిస్తున్నదని బాధితులు చెబుతున్నారు. కల్లు దుకాణాల్లో నిత్యం పరీక్షలు చేస్తూ.. ఏదో ఒక కారణం చెప్పి కల్లు ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కల్లులో క్లోరో హైడ్రేడ్, డైజోపాం, అల్ప్రాజోలం స్థాయులు అధికంగా ఉన్నాయని చెప్పి.. ఎక్సైజ్, నార్కోటిక్ బ్యూరో అధికారులు మామూళ్లు డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వకపోతే నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తున్నారని గీతకార్మికులు చెబుతున్నారు.

ఈత వనాల పెంపుపై శ్రద్ధ కరువు

గౌడన్నల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కారు రాష్ట్రవ్యాప్తంగా ఈత వనాలను పెంచింది. హరితహారంలో భాగంగా 2023 నవంబర్ నాటికి సుమారు 4 కోట్లకు పైగా ఈత, తాటి మొక్కలను నాటింది. ప్రస్తుత ప్రభుత్వం వాటి ఆలనా పాలనా పట్టించుకోవడం లేదని గౌడన్నలు అంటున్నారు. ఆ వనాలు అందుబాటులోకి వస్తే రాష్ట్రం మొత్తం స్వచ్ఛమైన నీరా అందించవచ్చని చెబుతున్నారు. వనాలకు అనుగుణంగా కల్లు దుకాణాలకు అనుమతులు ఇవ్వాల్సిందిపోయి.. కల్తీ కల్లు పేరుతో తమను నిత్యం వేధిస్తున్నారని, దుకాణాల సంఖ్యను తగ్గించేస్తున్నారని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గీత కార్మికులపై కేసులు ఇలా...

కేసులు	2023	2024
క్లోరో హైడ్రేడ్ సీజ్	52.7 (కేజీ)	1,529.1 (కేజీ)
డైజోపాం సీజ్	0	1.52 (కేజీ)
ఆల్ప్రాజోలం	38.3 (కేజీలు)	28.7 (కేజీ)
కల్తీ కల్లు	9	29
అరెస్టులు	14	33
కల్తీ కల్లు ధ్వంసం	811 (లీ)	2,167 (లీ)
వాహనాల సీజ్	22	28

గౌడ్ల జోలికొస్తే ఊరుకునేదిలేదు

పదేండ్ల కేసీఆర్ పాలనలో గౌడన్నలను నెత్తిన పెట్టుకుంటే.. ఏడాది కాంగ్రెస్ పాలనలో గీతన్నల మెడపై వేధింపుల కత్తులు వేలాడదీశారు. గీత కార్మికులకు నాటి ప్రభుత్వం అమలు చేసిన ఒక్క పథకం కూడా నేడు అందడం లేదు. గౌడ్లకు కేసీఆర్ మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు ఇస్తే.. ఈ ప్రభుత్వం ఉన్న కల్లు దుకాణాలను బలవంతంగా మూయిస్తున్నది. అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నది. హైదరాబాద్‌లోని గౌడన్నల ఆత్మగౌరవ పతాక 'నీరా కేఫ్'ను పట్టించుకునే నాథుడే లేడు. ప్రభుత్వానికి గౌడన్నల తరపున హెచ్చరిస్తున్నా. గౌడ్ల జోలి కొస్తే ఊరుకునేది లేదు. ఎంతవరకైనా తెగిస్తాం. ఖబడ్దార్.

- శ్రీనివాస్‌గౌడ్, మాజీ మంత్రి

5 లక్షల బీమా ఉన్నట్టా? లేనట్టా?

- పథకాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- గడువు తీరినా ప్రీమియం చెల్లించని వైనం
- 13,11,072 మంది ఎదురుచూపులు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ఆటోడ్రైవర్లు, హోంగార్డులు, జర్నలిస్టులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేసీఆర్ హయాంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. ఆ బీమా ప్రీమియం గడువు నిరుడు అక్టోబర్ 8నే ముగిసినప్పటికీ ఇంకా చెల్లింపులు జరపకుండా తాత్సారం చేస్తున్నది. దీంతో దాదాపు 454 క్లెయిమ్‌లకు సంబంధించి రూ.22.7 కోట్లు పెండింగ్‌లో పడటంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 13,11,072 మంది లబ్ధిదారులకు బీమా రక్షణ లేకుండా పోయింది. దీనిపై ట్రాన్స్‌పోర్టు, నాన్-ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లతోపాటు ఆటోడ్రైవర్లు, హోంగార్డులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కార్మిక, రవాణాశాఖల మధ్య సమన్వయ లోపం వల్లే తమకు సామాజిక భద్రత లేకుండా పోయిందని, పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ప్రీమియంను చెల్లించాలని, తమ బీమా పాలసీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. 2015లో మేడే సందర్భంగా కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పిస్తూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారు. దీని ద్వారా ఇప్పటివరకు వందల కుటుంబాలు లబ్ధి పొందాయి.

ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట

15 మంది మృతి - పలువురికి గాయాలు

న్యూఢిల్లీ : ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో శనివారం అర్ధరాత్రి తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో సుమారు 15 మంది మృతి చెందినట్టు సమాచారం. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. కుంభమేళాకు వెళ్లే భక్తులతో రైల్వేస్టేషన్ కిక్కిరిసిపోవడంతో భారీ తొక్కిసలాట చోటుచేసుకున్నట్టు తెలిసింది. ప్రయాగ్‌రాజ్ వెళ్లే పలు రైళ్లు రద్దయ్యాయనే వదంతులే ఈ తొక్కిసలాటకు ప్రధాన కారణమని భావిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

MSME TECHNOLOGY DEVELOPMENT CENTRE CHENNAI
Government of India Autonomous Body
CFTI, 65/1, G.S.T Road, Guindy, Chennai - 600 032
Organises 3 Days Theory & Practical Training Program on
GOLD AUDIT APPRAISAL
తేదీ : 20-Mar-25 to 22-Mar-25
కోర్సు ఫీజు : Rs.15000/- including GST
సమయం : 10:00 am to 1:00 pm
అర్హత : కనీసం 8th std
స్థలం : KHAMMAM
Chamber of Commerce (varthaka sangham) Gandichowk,Kinerasaniteyetar road, Khammam-1
కోర్సు కంటెంట్ : బంగారం యొక్క ప్రాథమిక లోహశాస్త్రం,టంకములు, బంగారం నాణ్యత మరియు పరీక్షా పద్ధతులు సాధనాలు మరియు పద్ధతులు ఉపయోగించి నేర్చుకోవడం, ఆభరణాల నికర బరువును గణించడం
కోర్సు ప్రయోజనాలు: ఆభరణాల అవుట్లెట్ ప్రారంభించడానికి, కుటుంబ వ్యాపారం ప్రారంభించడానికి బ్యాంకులు మరియు ఆర్థిక బంగారు విలువ నిర్ధారకుడు ఉద్యోగం పొందడానికి సంస్థలు, నాణ్యత ఆభరణాల కోసంగోలు సహాయపడుతుంది.
CASH DEPOSIT NOT ALLOWED / కాష్ డిపాజిట్ అనుమతించబడదు
Fees to be paid by DD drawn in favour of "Director, MSME TDC" payable at CHENNAI
Course fee can be made in the specified account: Director, MSME TDC, Chennai
A/c No.39868874350,Type: Current account, Bank: SBI, Branch: Guindy, IFSC: SBIN0000956
For more details contact Deputy Director, Room No.1, MSME TDC, Chennai - 32
Ph:044 22501529 Ext:27 Email: msmetdc@cftichennai.in-www.cftichennai.in
మరిన్ని వివరాల కోసం సంప్రదించండి - 96526 11011 / 96526 11022
GOVT OF INDIA CERTIFICATE WILL BE ISSUED TO SUCCESSFUL CANDIDATES

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి:29 Yrs, 5'9", MS, USA, సాఫ్ట్‌వేర్, 200K, H1B, వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★రెడ్డి:28 Yrs, 5'8", M.Tech (IIT), సాఫ్ట్‌వేర్, 27 Lakhs గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★కాపు:20 Yrs, 5'10", B.Tech, MBA, సాఫ్ట్‌వేర్, 30 Lakhs గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★మున్నూరుకాపు:39 Yrs, 5'6" M.Sc., సాఫ్ట్‌వేర్, 20 Lakhs, వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★ముదిరాజ్:33 Yrs, 5'9", B.Com., గవర్నమెంట్ జాబ్, 40,000/- P/M వరుడికి తగిన వధువు కావలెను. 9010051444
★గౌడ్స్:33 Yrs, 5'11", MS, Australia, సాఫ్ట్‌వేర్, 350 K గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★నాయీబ్రాహ్మణ్: 29 Yrs, 5'6', B.Tech, సాఫ్ట్‌వేర్, 7 Lakhs గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★ మాల:29 Yrs, 5'7", B.Tech. (IIT) సాఫ్ట్‌వేర్, 24 Lakhs గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888
★మాదిగ:28 Yrs, 5'7", B.Tech, సెంట్రల్ గవర్నమెంట్ జాబ్, 12 Lakhs గల వరునికి తగిన వధువు కావలెను. 9010051444
★2వ పెళ్ళి-CASTE NO BAR: 44 Yrs, 5'8", MBA, బిజినెస్, 15 Lakhs వరునికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను
★రెడ్డి:29 Yrs, 5'6", MBBS, MD, Doctor, 24 Lakhs గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి:34 Yrs, 5'3", MS, USA, సాఫ్ట్‌వేర్, 200 K, H1B గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి: 28 Yrs, 5'4", MS, USA, సాఫ్ట్‌వేర్, 130K, H1B గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★మున్నూరుకాపు:28 Yrs, 5'2", B.Tech, సాఫ్ట్‌వేర్, 15 Lakhs గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★ముదిరాజ్:28 Yrs, 5'1", B.Tech, సాఫ్ట్‌వేర్, 9 Lakhs గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444
★గౌడ్స్:32 Yrs, 5'1", MBA, సాఫ్ట్‌వేర్, 18 Lakhs, వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★నాయీబ్రాహ్మణ్:29 Yrs, 5'5", MBA, Marketing, 50,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★మాల: 27 Yrs, 5'4", B.Tech, గవర్నమెంట్ జాబ్, 12 Lakhs గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★మాదిగ: 27 Yrs, 5'4", M.Tech, సాఫ్ట్‌వేర్, 10 Lakhs గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★2వ పెళ్ళి-కమ్మ: 31 Yrs, 5'5", MS, USA, H1B, 100K గల వధువుకు USA Any వరుడు కావలెను. 7207930999

వరుడు కావలెను
★పద్మశాలి: 54/5'3"/ 1st or 2nd, కుల పట్టింపు లేదు. అందమైన వధువుకు Well Settled, India / Abroad, 50 Cr. గల వరుడు కావలెను. సెల్: 7673926517.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857